

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా. 0:00 (వారం)

సెహరీ

-. 0:00 (వారం)

పేదల ఆరోగ్యానికి కొండంత అండ

# సీఎంఆర్ఎఫ్

అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నియోజకవర్గంలోని 30 మందికి రూ.51.60 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



వివరాలు 8లో

18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 11 మార్చి 2025
పేజీలు 8

# నిషూలేని

## పంపిణీలు, విక్రయాలు

2లో

- జాడలేని ఆహార సలహా సంఘాలు
- హరించబడ్డ వినియోగ హక్కులు
- కరవైన ఆహార నాణ్యత, భద్రత









చేయిచేయి కలిపి వాననీటిని

# ఒడిసి పడదాం..

- వాననీటి సంరక్షణతో భూగర్భ జలాలకు కొత్త జీవం
- నీటి సంరక్షణపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం
- జల్ సంచయ్ జన్ భాగీదరి ప్రగతికి
- అధికారులు కృషిచేయాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2లో

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి **10, మేజర్ న్యూస్ :** వాననీటి సంరక్షణతో భూగర్భ జలాలు పెరుగుతాయని.. ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో



ఆడుదాం.. ఆంధ్రా... పేరిట..

# అవినీతి ఆట ఆడారు



పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా

వివరాలు 2లో

# ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా అధికారులను ఆదేశించిన కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు.

2

వివిధ రంగాల్లో..

# వక్ఫ్‌బోర్డ్‌ను అభివృద్ధి పరచాలి

మైనార్టీల ఆర్థిక స్థితిని మెరుగుపరచాలి

ప్రణాళికను త్వరితగతిన రూపొందించండి

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## వివిధ రంగాల్లో వక్ఫ్‌బోర్డ్‌ను అభివృద్ధి పరచాలి

### మైనార్టీల ఆర్థిక స్థితిని మెరుగుపరచాలి

### ప్రణాళిక ను త్వరితగతిన రూపొందించండి

### ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**విజయవాడ బ్యూరో, మార్చి 10, మేజర్ న్యూస్ :**విజయవాడ బందర్ రోడ్డు లోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మైనారిటీ వెల్ఫేర్ కమిషనర్ శ్రీధర్ తో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వక్ఫ్ బోర్డ్ కు ఏ విధంగా ఉపయోగపడుతాయి అనే విషయం పై అధ్యయనం చేశారు. వక్ఫ్ ఆస్తులను ఎన్ని రకాలుగా అభివృద్ధి పరచగలం అనే అంశం పై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులను, వక్ఫ్ ఆస్తులను ఉపయోగించి క్రీడ, వ్యాపార, పారిశ్రామిక, వ్యవసాయ, స్కిల్ డెవలప్మెంట్ రంగాల్లో వక్ఫ్ బోర్డ్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఆదాయాన్ని పెంచి, వచ్చిన ఆదాయాన్ని మైనారిటీల అభ్యున్నతికి ఉపయోగించాలని, తద్వారా మైనార్టీల యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని అబ్దుల్ అజీజ్ అధికారులకు సూచించారు. దీనికి సంబంధించిన ప్రణాళికను త్వరితగతిన రూపొందించాలని పేర్కొన్నారు. వారితో వక్ఫ్ బోర్డ్ సీఈఓ మొహమ్మద్ అలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

## ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**పామర్రు మార్చి 10 మేజర్ న్యూస్ :** గత పాలకులు ఆడుదాం.. ఆంధ్రా... పేరిట అవినీతి ఆట ఆడారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఎద్దేవా చేశారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు ఆటలు మానేసి అవినీతి ఆటలు బాగా ఆడారని విమర్శించారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని మొవ్వ లో గల వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణాజిల్లాలోనే ఎక్కడా లేని విధంగా ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 2014 -19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో యూజీసీ నిధులతో పెద్ద ఎత్తున దీని నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు ఈ నిర్మాణం పూర్తికావచ్చే సమయానికి గత పాలకులు అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు. అనంతరం గత ఐదు సంవత్సరాల సమయంలో ఈ స్టేడియంను కనీసం పట్టించుకోకపోవడంతో పనులు మధ్యలో నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు యూజీసీ నిధులు కోటి రూపాయలు మంజూరు చేయాలని సంబంధిత మంత్రివర్యులు, స్పీకర్ కు ఆయన విన్నవించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తయితే తూర్పు కృష్ణా జిల్లాలో ఎంతోమంది క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే గుడివాడ గడ్డం గ్యాంగ్, పామర్రు మాజీ ఎమ్మెల్యే ఇసుకాసురుడు కలిసి పెద్ద ఎత్తున అక్రమంగా అధిక లోడుతో ఇసుక వాహనాలను నడపడం వల్ల నియోజకవర్గంలోని రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయన్నారు. 50-60 టన్నుల బరువుతో ఇసుక లారీలను నడపడం వల్ల పలు వంతెనలు శిథిలావస్థకు చేరాయని, ఇటీవల అందులో 2 వంతెనలు కూడా కూలిపోయాయన్నారు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలో తన కోరిక మేరకు ఒక వంతెన నిర్మాణానికి ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని మరో వంతెన నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కాజ వద్ద నిర్మించిన బెయిలీ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని దానికి మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే చినముత్తేవి వద్ద గల బెయిలీ బ్రిడ్జి, యలమర్రు గ్రామం వద్ద కూలిన వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ దీనిపై సంబంధిత మంత్రి స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కుమార్ రాజా కోరారు.

# నిఘాలేని పంపిణీలు, విక్రయాలు





### జాడలేని ఆహార సలహా సంఘాలు

### నిఘా, తనిఖీ, నియంత్రణలు లేవు

### హరించబడ్డ వినియోగ హక్కులు

### కరవైన ఆహార నాణ్యత, భద్రత

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం, ప్రజా పంపిణీ, వసతిగృహ సంక్షేమం, టీ, టిఫిన్, బిర్యానీ పాయింట్లు, హోటళ్ళు, కిరాణా దుకాణాలు, రెస్టారెంట్లు, సూపర్ బజార్లు, మాంసం, చేపలు, కూరగాయల మార్కెట్లు, వంట గ్యాస్ విక్రయాలపై పర్యవేక్షణ, నిఘా, తనిఖీ, నియంత్రణ తూతూ మంత్రంగా మారింది. దీంతో పంపిణీలు పక్కదారి పట్టడం, లోపాలమయం కావడం, సరుకులు, పదార్థాల్లో నాణ్యత లేకపోవడం, అపరిశుభ్రంగా మారడం, కలుషితం కావడం, కల్తీలు నకిలీలమయం కావడం, ధరల నియంత్రణ లేకపోవడం, తూనికల్లో మోసాలుండడం వెరసి ఆహార ప్రమాణాలు అడుగంటాయి. వినియోగహక్కులు హరించబడ్డాయి. ఆహార నాణ్యత భద్రత కరవైంది. ఆహార నాణ్యత, భద్రతలపై ఆహార సలహా సంఘాలు నిరంతరం పనిచేస్తుండేవి. జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ఆహారం, సరుకులపై నిఘా పెట్టేవి. జిల్లాల్లో కలెక్టర్, డివిజన్లలో ఆర్డీవో, మండలాల్లో తహశీల్దార్లు ఛైర్మన్లుగా, ఎంపిపిలు వైస్ ఛైర్మన్లుగా, జడ్పీటీసీ సభ్యుడితో పాటు ముగ్గురు మహిళా ప్రతినిధులు, ఇద్దరు జర్నలిస్టులు, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారి, ఉపాధ్యాయులు, రైతులు, డీలర్లు, స్వచ్ఛంద సంస్థల, రాజకీయ పార్టీల నుండి ఒక్కొక్కరు సభ్యులుగా ఉండేవారు. మండల స్థాయిలో 3 నెలలకు, డివిజన్ స్థాయిలో 6 నెలలకు ఒకసారి సలహా సమావేశాలు నిర్వహించేవారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఆహార సలహాసంఘాలతో నిఘా పెట్టేది. ఆహార సలహా సంఘాల నియామకాలు లేకుండా ఏళ్ళు గడిచిపోతున్నాయి. దీంతో ఆహార పంపిణీ, కేంద్రాలపై నిఘా లేకుండా పోయింది. విచ్చలవిడిగా నకిలీ, కల్తీ వ్యాపారాలు రాజ్యమేలుతున్నాయి. నాసిరకం సరుకులు, ఆహార పదార్థాలు ప్రజలను అనారోగ్యంపాలు చేస్తున్నాయి. ఆహార నాణ్యత, భద్రత, వినియోగంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వమైనా ఆహార సలహా సంఘాల నియామకాలపై దృష్టి పెట్టాలని, నిఘా, నియంత్రణ, తనిఖీ వ్యవస్థలను పటిష్టం చేసి, ప్రమాదంలో పడిన ఆహార నాణ్యత, భద్రతలను, వినియోగదారుల హక్కులను కాపాడాలని రాష్ట్ర ప్రజానీకం కోరుకుంటోంది.

# చేయిచేయి కలిపి వాననీటిని ఒడిసి పడదాం..

(మొదటిపేజీ తరువాయి)

భూగర్భ జలాలది కీలకపాత్ర అని.. జిల్లాలో జల్ సంచయ్ జన్ భాగీదరి (జేఎస్ఎస్బీ) కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. సోమవారం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన న్యూఢిల్లీ నుంచి వర్చువల్‌గా జల్‌శక్తి అభియాన్-క్యాచ్ ది రెయిన్, జల్ సంచయ్ జన్ భాగీదరిపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ వీసీకి జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. డ్వామా, భూర్భ జలాలు, గ్రామీణ నీటి సరఫరా విభాగాల అధికారులతో కలిసి హాజరయ్యారు. జల్ సంచయ్ జన్ భాగీదరి కింద అమలవుతున్న కార్యక్రమాలు, ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి మార్గనిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో మాట్లాడుతూ ఒకవైపు వాననీటిని సంరక్షించుకోవడంతో పాటు భూగర్భ జలాల దుర్వినియోగాన్ని అడ్డుకోవడమూ చాలా ముఖ్యమని.. వర్షపు నీటి సంరక్షణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరముందన్నారు. వాననీటి సంరక్షణ వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పాటు వాననీటిని సరైన విధంగా నిల్వ చేసుకొని వినియోగించుకోవడం ద్వారా భూగర్భ జలాలపై ఒత్తిడిని తగ్గించవచ్చున్నారు. జలం పరంగా భవిష్యత్తులో ముప్పు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా వాననీటి సంరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ దిశగా చేసే ప్రయాణంలో జిల్లాలో జల్ సంచయ్ జన్ భాగీదరి కార్యక్రమంలో ప్రగతికి చేయిచేయి కలపాలన్నారు.

**ఒక రైతు ఒక నీటి కుంట నినాదంతో ముందుకెళ్లాలి**

ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పైసా ఖర్చు లేకుండా రైతుల పొలాల్లో నీటి కుంటల వల్ల పంటకు కావాల్సిన నీరు అందడమే కాకుండా భూగర్భ జలాల వృద్ధికీ దోహదం చేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. మృత్తికా, పోషకాల



క్రమక్షయాన్ని అడ్డుకునేందుకు ఈ కుంటలు ఉపయోగపడతాయని.. బహుళ ప్రయోజనాలున్న నీటి కుంటల గురించి రైతులకు పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2,713 కుంటలు మంజూరయ్యాయని.. వీటి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు కృషిచేయాలన్నారు. అదేవిధంగా 440 అంగన్వాడీ కేంద్రాల్లో రూఫ్ టాప్ వాన నీటి సంరక్షణ నిర్మాణాలు మంజూరుకాగా వీటిలో ఇప్పటికే 100 పూర్తయినందున మిగిలిన వాటిని కూడా పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు. గత నెల మూడో శనివారం పైలట్ ప్రాజెక్టుగా 1,350 ఇంకుడు గుంతలు మంజూరు చేయడం జరిగిందని.. జిల్లా అంతటా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. సరిహద్దు కందకాలతో పాటు ఉపాధి హామీ పథకం ద్వారా చిన్ననీటి జల వనరుల పునరుద్ధరణపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, భూగర్భ జలాల డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం.. ఆంధ్రా... పేరిట.. అవినీతి ఆట ఆడారు

**పామర్రు మార్చి 10 మేజర్ న్యూస్ :** గత పాలకులు ఆడుదాం.. ఆంధ్రా... పేరిట అవినీతి ఆట ఆడారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఎద్దేవా చేశారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు ఆటలు మానేసి అవినీతి ఆటలు బాగా ఆడారని విమర్శించారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని మొవ్వ లో గల వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణాజిల్లాలోనే ఎక్కడా లేని విధంగా ఇండోర్ స్టేడియం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 2014 -19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో యూజీసీ నిధులతో పెద్ద ఎత్తున దీని నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. దాదాపు ఈ నిర్మాణం పూర్తికావచ్చే సమయానికి గత పాలకులు అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు. అనంతరం గత ఐదు సంవత్సరాల సమయంలో ఈ స్టేడియంను కనీసం పట్టించుకోకపోవడంతో పనులు మధ్యలో నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు యూజీసీ నిధులు కోటి రూపాయలు మంజూరు చేయాలని సంబంధిత మంత్రి, స్పీకర్ కు ఆయన విన్నవించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తయితే తూర్పు కృష్ణా జిల్లాలో ఎంతోమంది క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే గుడివాడ గడ్డం గ్యాంగ్, పామర్రు మాజీ ఎమ్మెల్యే ఇసుకాసురుడు కలిసి పెద్ద ఎత్తున అక్రమంగా అధిక లోడుతో ఇసుక వాహనాలను నడపడం వల్ల నియోజకవర్గంలోని రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయన్నారు. 50-60 టన్నుల బరువుతో ఇసుక లారీలను నడపడం వల్ల పలు వంతెనలు శిథిలావస్థకు చేరాయని, ఇటీవల అందులో 2 వంతెనలు కూడా కూలిపోయాయన్నారు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలో తన కోరిక మేరకు ఒక వంతెన నిర్మాణానికి ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని మరో వంతెన నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కాజ వద్ద నిర్మించిన బెయిలీ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని దానికి మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే చినముత్తేవి వద్ద గల బెయిలీ బ్రిడ్జి, యలమర్రు గ్రామం వద్ద కూలిన వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ దీనిపై సంబంధిత మంత్రి స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కుమార్ రాజా కోరారు.

# చిన్నపిల్లల వైద్యం కోసం పికాబూ క్లినిక్ యాప్ ఆవిష్కరణ



విజయవాడ, మేజర్ న్యూస్ : చిన్నపిల్లల ఆరోగ్య సమస్యల కోసం, వారికి ఏర్ప డే ఆరోగ్య ఇబ్బందులకు సంబంధించిన విషయాలను రూపొందిస్తూ పీకాబు చిల్డ్రన్ క్లినిక్ వారు ఉచిత యాప్‌ను రూపొందించారు. సోమవారం సాయం త్రం నిర్మలా కాన్వెంట్ రోడ్ లోని నిర్మల కాన్వెంట్ ఎదురుగా ఉన్న పికాబు చిల్డ్రన్స్ క్లినిక్స్ డాక్టర్ గౌతమి అడిసుమిల్లి పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొం దించిన యాప్‌ను శాసనసభ్యులు గద్దె రామమోహన్, యలమంచిలి సుజనా చౌదరి, ఆంధ్ర హాస్పటల్ ఎండి పి.వి.రామారావు లు ఆవిష్క రించారు. శాసనసభ్యులు సుజనా చౌదరి ఎమ్మెల్యే గద్దె రామ మోహన్‌లు మాట్లాడుతూ చిన్న పిల్లల వైద్య విషయంలో తల్లి దండ్రులు అనేక విధాలుగా కంగారులు పడుతున్నారని వారికి ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రపంచాన్ని బట్టి ఇటువంటి సదుపాయాలు కల్పిస్తూ ముందుకెళ్తున్న పికాబు చిల్డ్రన్స్ క్లినిక్ వారిని వారు అభినందించారు. చిన్నపిల్లల డాక్టర్ గౌతమి అదుసుమిల్లి మాట్లాడుతూ తాము ప్రవేశపెట్టిన ఈ యాప్ లో పిల్లలు యొక్క మెడికల్ రికార్డులను ఎన్ని సంవత్సరాలు పాటు అయినా చెక్కు చెదరకంగా దాచుకోవచ్చు అన్నారు. అలాగే రోజువారి వాడే మందులు వాడకం తెలియని వారికి వారి ముందు ఫోటోలు చూపిస్తూ ఏ సమయానికి ఎంత శాతం సిరప్ గాని లేదా మెడిసిన్ గాని వేసుకోవాలనేది ఈ యాప్ ద్వారా చూపించబడుతుంది. అలాగే ఈ యాప్ ద్వారా అత్యవసర సమయంలో లేదా అర్ధరాత్రి సమయంలో, ఇతర ప్రదేశాలలో ఉన్నప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిల్లల వైద్యం సమస్యలపై తల్లిదండ్రులు కంగారు పడకుండా ఉచితంగా తగు సూచనలు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఆస్పటల్ ఎం.డి రామారావు, గద్దె క్రాంతి కుమార్, చిట్టినేని హర్షవర్ధన్ తదతరులు పాల్గొన్నారు.

## గంగానమ్మ జాతర ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే కైలే



పామర్రు మార్చి 10 మేజర్ న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో జరు గుతున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్స వాల్లో మాజీ శాసనసభ్యుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్‌తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్



**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట మార్చి 10 మేజర్ న్యూస్ : పేద వాడి ఆకలని తీర్చేం దుకు అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడుతు న్నా యని స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. సోమవారం పట్టణంలో అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సందర్శించిన అనంతరం అన్న క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడుతూ వారితో కలిసి టిఫిన్ చేశారు. అన్న క్యాంటీన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి టిఫిన్, భోజనాలు మంచిగా ఉన్నాయా అని అన్న క్యాంటీన్‌కు వచ్చిన వారిని అడుగుగా వారు బాగున్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారు.



## 15న శ్రీ ఉమా నాగలింగేశ్వర క్షేత్ర వార్షికోత్సవం

గుడివాడ, మేజర్ న్యూస్: గుడివాడ వలివర్తిపాడు పంచాయతీ బైపాస్ రోడ్డులో వెంచేసిన శ్రీ పరివార సమేత శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఈనెల 15వ తేదీన దేవస్థాన 16వ వార్షిక మహోత్సవాలు జరగనుంది. వార్షిక మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం దేవస్థాన ప్రాంగ ణంలో రాట ప్రతిష్ఠ, పూజలను వేద పండితుల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా సో మవారం నిర్వహించారు. దేవస్థాన ధర్మకర్త గంట రాజు స్వామి దంపతులు, భక్తులు రాట ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్నారు. దేవస్థాన వార్షిక మహోత్సవ వేడుక ల్లో భాగంగా శనివారం ఉదయం నుండి దేవస్థానంలో విశేష హోమ పూజ కార్యక్రమాలు, శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్స వాలు జరుగుతాయని ధర్మకర్త తెలియజేశారు. వార్షిక మహోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు గౌతమి శైలేంద్ర, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## 14న శ్రీ లక్ష్మీ జయంతి మహోత్సవం

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ఈనెల 14వ తేదీ శుక్రవారం గీతా మందిరంలోని శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవారికి లక్ష్మీ జయంతి ఉత్సవం నిర్వహించనున్నట్లు నిర్వా హకులు తెలిపారు. పాల్గుణ పౌర్ణమి రోజున అమ్మవారి తిరు నక్షత్రాన్ని పురస్క రించుకొని లక్ష్మీ జయంతి ఉత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 8 గంటలకు విశేష అభిషేకాలు, 10 గంటలకు పుష్పయాగం అనం తరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి అమ్మవారికి సహస్రనామాలతో కుంకు మార్చన, మధ్యాహ్నం 12 గంటలకు నీరాజ మంత్రపుష్పములు తీర్థ ప్రసాదాల వినియోగం జరుగుతుందని కావున ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపా కటాక్షాలు పొందగలరని అన్నారు.

# నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి

చల్లపల్లి మేజర్ న్యూస్ : నిర్ణయ అధికారంలో మహిళా భాగస్వామ్యం పెరగాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని ఆకాంక్షించారు. కృష్ణాజిల్లా చల్లపల్లి లోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో ఏపీ మహిళా సమైక్య కృష్ణ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు, జ్యోతిబాయ్ పూలే వర్ధంతి సభ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దుర్గ భవాని మాట్లా డుతూ భారతదేశంలో మహిళలకు గౌరవంగా జీవించే హక్కు ఒకరు పెట్టే భిక్షకాదని, ఇది హక్కు అని పేర్కొన్నారు. అంతేకాక మహిళలకు రక్షణగా ఎన్ని చట్టాలు ఉన్నా అవి నిరుపయోగంగానే ఉంటున్నాయన్నారు. మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. లింగ సమానత్వంలో ప్రపం చ దేశాల్లో భారతదేశం 108వ స్థానంలో ఉందని, లింగ సన్మానత్వం కోసం మహిళా శక్తి సంఘటిత పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. వివేకానంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పెమ్మసాని రమేష్ బాబు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. తమ కళాశాలలో నిర్వహించే పోటీ పరీక్షల్లో మొదటి మూడు బహుమతులు బాలికలు కైవసం చేసుకునే పరిస్థితి ఉంటుందని తెలిపారు. బాలికలు విద్యా రంగంలో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలను నిర్వహిస్తారని,ఆదిశగా బాలికలు



ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి మాట్లాడుతూ రాజకీయ,ఆర్థిక రంగాలలో మహిళలు భాగస్వామ్యం ఎంతో అవసరమనిపేర్కొన్నారు. మహిళలు గౌరవంగా జీవించే హక్కు దాతృత్వం కాదు - ఇది మన హక్కు అనే అంశంపై విద్యార్థులకు వ్యా సరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రథమ ద్వితీ య తృతీయ బహుమతి సాధించిన విద్యార్థినులకు నగదు పురస్కారాలను అందించి ప్రోత్సహించారు. హనుమానుల రాణి కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో మహిళా సమైక్య నాయకులు దేవ భక్తుని నిర్మల, కంచర్ల ప్రభు కుమా రి, కంఠంనేని జ్యోత్స్న దేవి, ప్రముఖ పారిశ్రామికవేత్త మాలేం పాటి కాంచన రావులు ప్రసంగించగా మహిళలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జెప్టో సూపర్‌సేవర్ నూతన ప్రచార కార్యక్రమం ప్రారంభం




విజయవాడ, మేజర్ న్యూస్ : భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందు తున్న శీఘ్ర వాణిజ్య వేదిక అయిన జెప్టో తన సూప ర్‌సేవర్ ప్రచారాన్ని ఆవి ష్కరించింది. ఇందులో సూపర్ స్టార్ ఎన్‌టిఆర్ ఈ ప్రచారం జెప్టోపై అ మ్మకందారులచే నిర్వహిం చబడిన అజేయమైన ధర లను హైలైట్ చేస్తుందని జెప్టోలోని చీఫ్ బ్రాండ్, కల్చర్ ఆఫీసర్ చందన్ మెండిరాట్టా చెప్పారు. జూనియర్ ఎన్ టీఆర్ తన ప్రత్యేకమైన తీవ్రత, మనోజ్ఞతను ప్రచారానికి జోడిస్తుందన్నారు. జెప్టోతో సహకరించడం ఒక జెప్టో యొక్క పొదుపు ఈ ప్రచారం వేగవంతమైన స్మార్ట్ షాపింగ్ యొక్క ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంద న్నారు. ఎన్‌టిఆర్ జూనియర్ యొక్క తీవ్రత జెప్టో యొక్క ఆత్మకు సరైన మ్యాచ్, శీఘ్ర షాపింగ్ యొక్క థ్రిల్‌ను గణనీయమైన పొదుపుతో మిళితం చేస్తుందన్నారు. సూపర్‌సేవర్‌ను ప్రారంభించినదుకు, మా ప్లాట్‌ఫామ్‌లో కనిపించే ధరలను ప్రారంభించినందుకు అమ్మకందారులకు ధన్యవాదాలు తెలిపారు. టీవీ, యూట్యూబ్, మెటా, అవుట్డోర్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారం చేయడానికి సెట్ చేయబడిందని, ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్ సందర్భంగా, జెప్టో సూపర్‌సేవర్ ప్రచారం ఒక ముఖ్యమైన ముద్రను వదిలివేస్తుందని హామీ ఇచ్చిందని చెప్పారు.

## వైజాగ్‌ను ప్రకాశవంతంగా మార్చిన బ్లెండర్స్ ప్రైడ్ఫ్యాషన్ టూర్



విజయవాడ, మేజర్ న్యూస్ : ఫ్యాషన్, టెక్నాలజీ, వినోదాన్ని మిళితం చేసి వైజాగ్‌లో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైభవోపేతంగా జరిగింది. ఈ సా యంత్రం ఫ్యాషన్ యొక్క భవిష్యత్తు కు జీవం పోస్తూ తమన్నా భాటియా షో స్టాపర్‌గా రన్‌వే పై నడవగా అక్షత్ బన్సల్ యొక్క బ్లోనీ మనసులను దోచు కుంది. అద్భుతమైన ఆవిష్కరణలు ఆవిష్కృతమవుతున్నప్పుడు రిత్విజ్ యొక్క ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఉత్సాహాన్ని తారా స్థాయికి చేర్చింది. ఫ్యాషన్ డిజై న్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన బ్లెండర్స్ ప్రైడ్ఫ్యా షన్ టూర్ ఒక అద్భుతమైన ప్రదర్శనగా నిలిచింది. అక్షత్ బన్సల్ యొక్క కలెక్షన్ ఏఐ జనరేటెడ్జువెల్స్, 3డి-మోడల్డ్ ఎలిమెంట్స్, అత్యాధునిక వ స్త్రాలతో రన్‌వేను విప్లవాత్మకంగా మార్చింది. తమన్నా భాటి యా యొక్క షోస్టాపింగ్ వాక్ రన్‌వేను సజీవంగా మార్చింది. చెఫ్ మొహ మ్మద్ ఆషిక్ యొక్క ఆహ్లాదకరమైన వంటకాలు, రిత్విజ్ యొక్క హై-ఎనర్జీ బీట్‌లు శైలి, ఆవిష్కరణ, లయతో కూడిన మంత్రముగ్ధమైన సాయంత్రాన్ని సంపూర్ణం చేశాయి.

## కారు ఢీకొట్టి స్కూటీపై వెళుతున్న వ్యక్తి మృతి



గుడ్లవల్లేరు, మేజర్ న్యూస్ : కారు ఢీకొని స్కూటీపై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన



సోమవారం గుడ్లవల్లేరు మండలం అంగలూరు వద్ద జరిగింది. గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ తెలిపిన సంఘటన వివరాల్లోకి వెళ్తే గుడివాడ ఇందిరా నగర్ నివాసి రెడ్డి వెంకటేశ్వ రరావు (45) (తండ్రి కృష్ణమూర్తి) యాక్టివా స్కూటీ పై పెదన మండలం చెన్నూరు గ్రామంలోని తన స్వంత పొలం వ్యవసాయ పనులు కోసం వెళ్తున్నాడు. గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామ శివారులో మచిలీపట్నం నుండి గుడివాడ వైపు వెళ్ళు కారు డ్రైవర్ ఎదురుగా వచ్చే స్కూటీని ఢీకొట్టడంతో స్కూటీపై ప్రయాణిస్తున్న రెడ్డి వెంకటేశ్వర రావు తలకు బలమైన గాయం, చేతికి, కాలుకి గాయాలై సంఘటనాస్థలంలోనే మరణించాడు. కేసు నమోదుచేసి కారును, డ్రైవరును అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## గుడ్లవల్లేరులో సమర్ధవంతంగా పి4 సర్వే

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరులో పి4 సర్వేను సచివాలయ సిబ్బంది సమర్ధవంతంగా జరిగిస్తున్నారు. గుడ్లవల్లేరు గ్రామంలో ఆయా ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది చేస్తున్న సర్వే తీరుతెన్నులు, కుటుంబాల వివరాల సేకరణ, నమోదులను పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు పర్యవేక్షించారు. అలాగే సర్వేపై ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలపై స్పందిస్తూ పేదప్రజల ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాల పెంపుదలకోసం రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో, ప్రతిష్టాత్మకంగా పి4 సర్వే నిర్వహిస్తోందని, సర్వే ఏ పథకం యొక్క ప్రయోజనాలను ప్రభావితం చేయదని కార్యదర్శి నరసింహారావు ప్రజలకు విశదీకరిస్తుండడం విశేషం. సర్వేలో విఆర్వో ఎస్.ప్రకాష్, ఎఎఎన్ఎమ్ రమ, డిజిటల్ అసిస్టెంట్ సుస్మిత, వెల్ఫేర్ అసిస్టెంట్ మౌనిక, ఎగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, సర్వేయర్ వినయ్ తదితరులు ఆయా ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తున్నారు.

## శ్రీకొండలమ్మ దేవస్థానంకు ప్రసాదం కవర్లు అందచేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంనకు లడ్డు, పులిహోర ప్రసాదం ప్యాకింగ్ కవర్లు మచిలీపట్నం సిఎంఆర్ షాపింగ్ మాల్ ఉచితంగా అందచేసింది. ప్రసాద పంపిణీకి 4 నుండి 6 సైజులవి 10వేల చిన్న కవర్లు, 10 నుండి 14 సైజు 10వేల పెద్ద కవర్లు ప్రత్యేకముగా తయారు చేయించి శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు అందజేసినారు. ఈ సందర్భంగా సిఎంఆర్ షాపింగ్ మాల్స్ ఎం.డీ.మావూరి వెంకట రమణకు ఈవో కొండలరావు కృతజ్ఞతలు తెలియజేసారు. దాతలు, భక్తులు తమ దాతృత్వ విరాళాలు, కానుకలు శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానము బ్యాంకు అక్కౌంట్ నెం.587422559 ఇండియన్ బ్యాంక్, వడ్లమన్నాడు బ్రాంచి ఐఎఫ్ఎస్‌సి ఐడిబి000వి049కు సమర్పించవలసినదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో కోరారు.

## గంగానమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మార్చి 10 మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్‌లో జరిగిన గంగానమ్మ జాతరలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున ఆయనకు ఘన స్వాగతం పలికి పూజలు చేయించారు. అనంతరం ఆయనను నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాటిశెట్టి నరేష్, కృష్ణా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు దాలిపర్తి ప్రసాద్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎల్లప్పుడూ ప్రజా సేవలో మున్సిపల్ కమిషనర్ రమణ బాబు





**నందిగామ, మార్చి 10, మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా నందిగామ పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛ నందిగామ నిర్మాణం కోసం ఉదయాన్నే మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బందితో కలిసి నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని ఏరియాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు నందిగామ పురపాలక సంఘం కమిషనర్ సివి రమణబాబు. స్వయంగా తెల్లవారుజామున 5 గంటలకే రోడ్లమీదకు వస్తున్న కమిషనర్ ఆయా వార్డుల్లోని సచివాలయ శానిటరీ సెక్రటరీ లను వెంటబెట్టుకొని రైతు బజారు అన్నా క్యాంటీన్, అలాగే ప్రధాన రహదారులపై శానిటేషన్ సిబ్బంది చేస్తున్న పనులను తనిఖీ చేస్తున్నారు. కమిషనర్ గా పదవీ బాధ్యతలు తీసుకున్న ఇవి రమణబాబు చాలా కాల క్రితం నుండి స్వచ్ఛ నందిగామ కోసం విస్తృతంగా పట్నంలోని ప్రతి ప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు. అలాగే గతంలో చిందరవందరిగా ఉన్నా మున్సిపల్ కార్యాలయం చుట్టూ పరిస రాలను ప్రతిరోజు పరిశుభ్రం చేయిస్తున్నారు. అలాగే కార్యాలయం ముందు భాగంలో ప్లాస్టిక్ వాడకం నిషేధం పై ఆసక్తికరమైన ఆయిల్ పెయింట్లు తో కూడిన వర్ణ చిత్రాలను ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నీటి అద్దం లేకుండా బోర్ వేయించారు. ఇదే నేపథ్యంలో పట్టణ ప్రజలు ఈ ఏడాది వేసవిలో సైతం ఎలాంటి మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా పాత కొత్త మున్నేటి వాటర్ స్కీం వద్ద నూతన బోర్లను నిర్మింప చేశారు. అలాగే పట్టణ పరిధిలో ఉన్న 60 కిలోమీటర్ల మంచినీటి పైప్లైన్లను ఎక్కడా లీకేజీ లేకుండా మరమాతులు చేయించారు. గతంలో ఈ మున్సిపాలిటీ కి సంబంధించి అనేకమంది ప్రజలు నిత్యము అప్పటి కమిషనర్ను



కలిసి వినదులు సమర్పించేవారు. కానీ నేడు కమిషనర్ ఈవి రమణబాబు ఆధ్వర్యంలో నేటికీ కూడా ఒక్క ఫిర్యాదు ప్రజల నుంచి రాకపోవడం గమనార్హం పలువురు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో కూడా ప్రతిభ కనబరిచిన కమిషనర్ కు కలెక్టర్ లక్ష్మి షా నుంచి ఉత్తమ కమిషనర్ ప్రశంస పత్రం అందుకున్నారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన సర్పంచ్ గంగారత్నం



**గన్నవరం, మార్చి 10, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను సర్పంచ్ సర్నాల గంగారత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండతీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేతప్ప బయటకు రావద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు, గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనలు మేరకు పంచాయతీ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారికి ఇరువైపులా ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెండు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాజేంద్రప్రసాద్, స్థానిక టీడీపీ యువనేత సర్నాల బాలాజీ, టీడీపీ నాయకులు దాసరి నాగమహేష్, గూడవల్లి సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నాయకుడు మహేష్, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగంగానమ్మ అమ్మవారి నూతన ఆలయ శంకుస్థాపన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామంలోని శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానం జీర్ణోద్ధరణ నిర్వహించనున్న సందర్భంలో సోమవారం ఉదయం 9.28 నిమిషాలకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితులచే హోమాలు పూర్ణాహుతి ఈ సందర్భంగా నిర్వహించారు. 30 లక్షల అంచనా వ్యయంతో తలపెట్టిన శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎఎంసి మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, మాజీ సర్పంచ్ వల్లభనేని వెంకట సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, కొసరాజు వెంకటాద్రి, ఎలమంచిలి రామ్మోహనరావు, ఎలమంచిలి రామకోటేశ్వరరావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని వరప్రసాద్, పోలవరపు వెంకట్రావు, కాకాని కోటేశ్వర రావు, కోలా రాధాకృష్ణ నాయుడు, అడుసుమిల్లి సుబ్బయ్య, ఈడుపుగంటి ఉమామహేశ్వరరావు, పొట్లూరి రవికుమార్, కాకాని రామారావు, మురాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**పామర్రు మార్చి 10 మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. పామర్రు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఈనెల 12వ తేదీన తమ పార్టీ ఆదేశాల మేరకు నిర్వహింప తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, వసతి దీవెన పథకం కింద అందించాల్సిన నిధులను కూడా మంజూరు చేయాలని, అలాగే నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల అమలు కోసం తమ పార్టీ పిలుపుమేరకు ఈ నెల 12వ తేదీన యువత పోరు పేరిట యువత, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు తాడిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నందిపాటి సురేష్ రెడ్డి, కొచ్చర్ల శ్రీను, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంటే కూటమి ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా?





## సూపర్ సిక్స్ హామీల్లోనూ విఫలం

## 12న కలెక్టరేట్ వద్ద యువత పోరులో విద్యార్థులు గళమెత్తాలి

## పోస్టర్ ఆవిష్కరణలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పిలుపు

**విజయవాడ మేజర్ న్యూస్ :** విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతుందని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేదని దుయ్యబట్టారామె. పాతబస్తీలోని బ్రాహ్మణ వీధిలో వైసిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో మార్చి 12న వైసిపి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే యువత పోరు పోస్టర్ ను సోమవారం మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసారో ప్రజలందరికి తెలుసన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో నిర్వహించిన సభలలో మూలాన కూర్చున్న ముసలమ్మ, మంచం మీద కూర్చున్న తాత లకు కూడా జగన్ బటన్ నొక్కి పథకాలు అందచేశారన్నారు. మరి నేడు చంద్రబాబు నాయుడు ఎందుకు బటన్ నొక్కి పథకాలు అమలు చేయలేకపోతున్నాడో చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తాము జగన్ కంటే ఒక రూపాయి ఎక్కువ ఇస్తామని చెప్పిన వ్యక్తి, నలభై ఏళ్ళ ఇండస్ట్రీ అన్ని చెప్పుకున్న వ్యక్తి ఎన్నికల ముందు ఇన్ని హామీలు అమలు చేయలేమని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. అబ్బదపు హామీలని, బూటకపు హామీలని ఇంత అనుభవం అనుకునే వ్యక్తి ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పుడు మేము అమలు చేయలేము చేతులెత్తేసి ప్రజలు అర్థం చేసుకోవాలనడం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. నాడు నేడు స్కూల్ గాని, మిడ్ డే మీల్స్ గాని, స్కూల్ యూనిఫార్మ్ గాని, బ్యాగ్ లు గాని, ఇంగ్లిష్ మీడియం స్కూల్ గాని, టాబ్ లు గాని విద్యార్థులకు టాబ్ లు గాని, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజ్ రియంబర్స్మెంట్ వంటి అనేక పథకాలను జగన్ మోహన్ రెడ్డి అమలు చేసారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం త్రైమాసికం నుంచి ఒక విడత కూడా ఫీజ్ రీయంబర్స్మెంట్ చెల్లించకపోవడం. డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుకునే విద్యార్థులు ఫీజ్ లు చెల్లించకపోవడంతో పరీక్షలకు వెళ్ళేటపుడు ఫీజ్ బకాయిల పడకపోవడం వళ్ళ హాల్ టికెట్ లు కాలేజ్ యాజమాన్యాలు ఇవ్వకపోవడం, ఉద్యోగాలకి వెళ్లాలని సర్టిఫికెట్లు అడుగుతుంటే ఫీజ్ చెల్లించాలని సర్టిఫికెట్ లు ఇవ్వకపోవడం వంటివి జరుగుతున్నాయన్నారు. ఇంత నిర్లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులపట్ల వ్యవహరిస్తుందన్నారు ..విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చ్ 12వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే పోరు కార్యక్రమంలో వైసిపి నాయకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని విజయవంతం చేయాలన్నారు. గతంలో రైతన్నకు అండగా, కరెంట్ చార్జీల బాదుడు పై పోరుబాట వంటి కార్యక్రమాలు చేసిన తరువాత కూటమి ప్రభుత్వం దారిలోకి వచ్చి కొంత మంది రైతులకైనా డబ్బులు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 12వ తేదీ కోర్ట్ వద్ద నుంచి నడక దారిన బయలుదేరి కలెక్టర్ కి విద్యార్థుల ఫీజ్ బకాయిలను వెంటనే చెల్లించాలని విజ్ఞాపన పత్రం అందజేస్తామన్నారు. దుర్గ గుడి మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ...చంద్రబాబు నాయుడు 2014 లో కూడా అమలు కానీ హామీలు ఇచ్చిన సందర్భాలు చూశామని, రాష్ట్ర ప్రజలందరినీ ఏ రకంగా మోసం చేసారో మనందరం చూశామన్నారు. విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తూ ఎంత ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారన్నారు. 2019 లో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత అందించిన పాలనను ప్రజలందరూ చూశారన్నారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి మీరు వచ్చి తొమ్మిది నెలలు అయిందని మీరు ఇస్తానన్న నిరుద్యోగ భృతి నెలకు మూడు వేల చొప్పున 27 వేల రూపాయలను విద్యార్థులకు ఎప్పుడు ఇస్తారు అన్ని ప్రశ్నించారు. విద్యార్థులు చదువుకోవడానికి స్టైఫండ్ కింద మూడు వేల రూపాయలను ఇవ్వాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉందన్నారు. ఫీజ్ రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం కాలేజ్ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఫీజ్ రీయంబర్స్మెంట్ రాలేదు మీరు డబ్బులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని కాలేజ్ యాజమాన్యాలు విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న బాధను చూసి తొమ్మిది నెలలోనే కూటమి ప్రభుత్వం విఫలమైందని ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మండేపూడి ఛటర్జీ, యర్రగ ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, పడిగపాటి చైతన్య రెడ్డి, బాపతి కోటిరెడ్డి, గోదావరి గంగ బాబు, శిరంశెట్టి పూర్ణ చంద్రరావు, షేక్ హయత్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత

**నందిగామ, మార్చి 10, మేజర్ న్యూస్:** పట్టణంలోని డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో ప్రతి నెల 9వ తారీఖున గర్భిణీ స్త్రీలకు పమ్సా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం ద్వారా గర్భిణీ స్త్రీలకు ఆహారం, పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంను హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అంబారు పేట శ్రీ సద్గురు బోదానందస్వామి చారిటబుల్ ట్రస్టారి సౌజన్యంతో ఈరోజు గర్భిణీ స్త్రీలకు భోజనం, పౌష్టికాహారం ఏర్పాటు చేశారు. ప్రతి నెలా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమము నచ్చి శ్రీ సద్గురు బోదానంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇకనుంచి ప్రతినేల 9 వ తేదీన పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ బోధనంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మెడికల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సీతారావమ్మ గైనకాలజిస్ట్ మాధవిలత, హెడ్ నర్సు లక్ష్మి కాంతం హాస్పిటల్ సిబ్బంది గర్భిణీ స్త్రీలకు ఆహారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వెన్ననపూడి విద్యార్థులు ఎంపిక



**నందివాడ, మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నందివాడ మండలం వెన్ననపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారు. ఈనెల 7వ తేదీ శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొవ్వ గ్రామంలో నిర్వహించిన సబ్ జూనియర్ బాల, బాలికల కబడ్డీ ఎంపికలలో ఎస్.కే.బి. ఆర్.ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్ననపుడికి చెందిన ఇద్దరు బాలికలు బొమ్మిడి నాగచైతన్య,మేడేపల్లి నిహారిక రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ఎం.ఎన్ వాణి తెలియజేశారు. వీరు ఈనెల 14,15,16 తేదీలలో కడప జిల్లా పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలియజేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులు పరిసే యేసు రత్నం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు పి.ఎం.ఎన్ వాణి, పాఠశాల సిబ్బంది గ్రామ సర్పంచ్ అరవ బాబి, కోనేరు వెంకన్న బాబు అలాగే విద్యా కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## శ్రీ చైతన్య స్కూలు నూతన ప్రాంగణం, జ్యూస్ పాయింట్ ప్రారంభించిన కోగంటి





**కంచికచర్ల మార్చి10 మేజర్ న్యూస్ :** స్థానిక మధిర రోడ్డులో గల శ్రీ చైతన్య స్కూల్ నూతన ప్రాంగణాన్ని,స్థానిక పంచాయతీ కాంప్లెక్స్ లోని జేబీ జ్యూస్ పాయింట్ ను కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సోమవారం ప్రారంభించారు.స్కూల్ ప్రాంగణంలో ప్రారంభోత్సవ గుర్తుగా మొక్కలు నాటారు. పిల్లల భవిష్యత్తు కూడా మొక్కల ఎదుగుదల వలె అభివృద్ధి చెందాలని వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషిస్తూ విద్యార్థులను ఆశీర్వదించారు. చైతన్య సంస్థల ఏజీఎం మురళీకృష్ణ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జెబిజ్యూస్ పాయింట్ యజమానులు షేక్ జాని, బాజీలకు కోగంటి శుభాకాంక్షలు తెలిపి వ్యాపారం బాగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.



## రాయచోటిలో జరిగిన సంఘటనపై హిందూ సంఘాల నిరసన

**నందిగామ, మార్చి 10, మేజర్ న్యూస్:** విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో కడప జిల్లా రాయచోటి గ్రామంలో జరిగిన వీరభద్ర స్వామి ఊరేగింపు మహోత్సవంలో హిందువులపై దాడిని ఖండించారు.కడప జిల్లా రాయచోటి గ్రామంలో వీరభద్ర స్వామి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమంలో కొందరు మూకలు స్వామివారి ఊరేగింపుని అడ్డుకొని హిందువులపై దాడులు చేసి గాయపరిచి మళ్లీ తిరిగి వారి మీద కేసు నమోదు చేయించిన విషయంపై సోమవారం నందిగామలో ధర్నా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ దాడిపై నందిగామ ఆర్డిఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ అక్కడ జరిగిన సంఘటనపై అధికారులు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అక్రమ కేసులు పెట్టిన హిందువులను తక్షణమే విడుదల చేయాలని ఈ కేసు దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీవో నీ కోరారు.ఈ కార్యక్రమంలో వాచెస్పతి, అడపా స్వామి,మునగంటి కామేశ్వరరావు, అశోక్, శర్మ, శ్రీనివాసరావు, పూజారి రాజేష్, వడ్డెల్లి సుధాకర్, వెంకట్రావు, కనితి సుబ్బారావు, కోవెలమూడి వెంకటనారాయణ, ఊటుకూరు సత్యనారాయణ, అక్కిస్వామి, తులసి కృష్ణ, లక్ష్మణ్, శివ, అమరలింగాచారి, నాగమయ్య, గోపి, బాదర్ల ఆంజనేయులు, రావూరి రమేష్, గోనెల సత్యనారాయణ, హిందూ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు బల్లలు వితరణ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** కాట్రగడ్డ ట్రస్టు విజయవాడ వారు వితరణగా ఇచ్చిన 14 బల్లలను ఎ కొండూరు మండలంలోని గొల్లమండల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి మేకల డేవిడ్, ఎ కొండూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావులు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యను ప్రభుత్వం ఏ విధంగా ప్రోత్సాహిస్తుందో అలానే సేవాభావంతో ట్రస్టుల ద్వారా పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడమే లక్ష్యంగా ట్రస్టులు పనిచేస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ప్రతి విద్యార్థికి కూడా ఉచితంగా దుస్తులు,మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వాలు ఆదుకుంటున్నాయని ప్రతి విద్యార్థి కూడా ఉన్నతమైన విద్యను అభ్యసించి ముందుకు వెళ్లాలనిసూచించారు. గతంలో కూడా కాట్రగడ్డ ట్రస్ట్ విజయవాడ వారిచే గొల్లమండల తండా గొల్లమండల హరిజనవాడ తదితర ప్రాంతాల్లో పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కేశవరావు,మాజీ సర్పంచ్ వంకలపాటి వెంకటేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ కటారి ఆదినారాయణ, డి సోమేశ్వరరావు, సుశీల లక్ష్మీ కాంతం, ఎస్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులుగా వెంకటేశ్వర ప్రసాద్ తిరిగి విధుల్లో చేరిక



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులు యమ్. వెంకటేశ్వర ప్రసాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా సోమవారం తిరిగి విధుల్లో చేరారు. గత 3 నెలలు ఆర్జిత సెలవులో వెళ్లిన వారు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఇప్పటివరకు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన ఎస్ వి మోహన్ రావు నుండి వారు పదవి బాధ్యతలు స్వీకరించారు.



## భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి పూలే

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్త్రీలు చదువుకోరాదనే మూఢ విశ్వాసానికి వ్యతిరేకంగా పోరాడి మహిళలకు అక్షరాలు నేర్పిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి భాయ్ పూలే అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక గాంధీ క్షేత్రలో సావిత్రి భాయ్ పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక సంస్కర్త అయిన తన భర్త జ్యోతిరావు పూలే బాటలో పయనిస్తూ ఆయన వద్ద అక్షరాలు నేర్చుకుని స్త్రీ విద్యకు ఆద్యురాలిగా సావిత్రి సమాజ సంస్కర్తగా విప్లవాత్మక మార్పునకు నాంది పలికారన్నారు. అనేక ఆటంకాలు ఎదుర్కొని సావిత్రి భాయ్ పూలే స్త్రీలకు విద్య నేర్పారన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కర్రా సుధాకర్, కూటమి నాయకులు మండలి రామ్మోహనరావు, బండ్రెడ్డి హరి, అన్నపరెడ్డి రాందాస్, యలవర్తి చిన్నా, గరికపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త వీరనారి సావిత్రిబాయి పూలే



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సంఘసంస్కర్త వీరనారి సావిత్రిబాయి పూలేని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయులు మహిళల విద్య కోసం సమాజాజ అభ్యుదయ కోసం వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన వీరనారి సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1897 మార్చి 10న ప్లేగు వ్యాధి సోకిన పిల్లవాడికి సేవ చేస్తుండగా ఆమెకు ఆ మహమ్మారి వ్యాధి సోకి కన్నుమూశారని ఆధునిక భారతదేశ చరిత్రలో సావిత్రిబాయి దువ్వ తారగానే వెలుగొందుతూ ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుపుర్తి రమేష్ జెడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ నలకుర్తి పృథ్వీరాజ్ నియోజకవర్గం బూత్ కన్వీనర్ మద్ది వెంకటనారాయణ యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు వైయస్సార్ సిపి నాయకులు ఇంకొల్లు శేషగిరి గుంటూరు సురేష్ యాసం శివ గరికిపాటి కృష్ణారావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల నాటి సమస్య పరిష్కారం



**రెడ్డిగూడెం, మార్చి 10, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో రెడ్డిగూడెం రజకుల కాలనీవాసుల కోరిక మేరకు, మండల కూటమి నాయకుల సహకారంతో పురాతనంగా పాడుబడి, నీరు లేని నిరుపయోగంగా ఉన్న బావిని పూడ్చివేయడానికి తెలుగుదేశం మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ మంచి పనితో రజకుల కాలనీవాసుల అనేక ఏళ్ల కోరిక నెరవేరుతుంది. పూడ్చబడిన ప్రదేశంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మార్గం సుగమమవుతుందని ఆయన అన్నారు. ఇది స్థానిక ప్రజలకు మరిన్ని వసతులను అందించేందుకు, సామాజిక సమగ్రతను పెంపొందించేందుకు జరిగిన మరో శుభపరిణామం. ప్రజా సంక్షేమమే మా లక్ష్యం అని నాగేశ్వర రెడ్డి అన్నారు. రజక కాలనీవాసులు ఎన్నో ఏళ్ల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు, కూటమి నాయకులకు, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డికి, ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎస్టీయూ రాష్ట్ర నాయకులు కొమ్ము ప్రసాద్, కృష్ణా గుంటూరు నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వారికి దీర్ఘకాలంగా అందవలసిన డి ఏ ఎరియర్లు ఇప్పించాలని, 12వ పిఆర్సి ప్రకటించే వరకు ఐఆర్ 30% ప్రభుత్వం మంజూరు చేసేలా కృషి చేయాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వినతిపత్రం అందించారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారని కొమ్ము ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ యువత పోరును విజయవంతం చేయండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 12వ తేదీన చేపట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం తన కార్యాలయంలో యువత పోరు కరపత్రాలను ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ బుధవారం యువత పోరు తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు సింహాద్రి చెప్పారు. ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై ప్రభుత్వం దిగి వచ్చేవరకు పోరాటం సాగుతుందని,రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు యువతను మోసగించిన కూటమిపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ యువత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాట కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో ఆయా వర్గాల ప్రజలు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టర్లకు మెమోరాండం సమర్పించడం జరుగుతుందన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులు నియోజకవర్గంలో అవినీతికి పాల్పడుతూ ప్రజా సొమ్మును దోచుకుంటున్నారని ఇసుక, బుసుక,పేదల బియ్యాన్ని దొడ్డిదారిన అమ్మకాలు చేస్తున్నారన్నారు. నియోజవర్గంలో జరుగుతున్న అక్రమాలు అవినీతి మండలి కుమారుడు, అల్లుడే చేస్తున్నారన్న విషయం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి తెలుసునని, నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిని నిలదీస్తాం బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలకుర్తి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో మేలు చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని గతంలో చంద్రబాబు 16 వేల కోట్ల రూపాయలు కాయలు పెట్టి ప్రభుత్వం వారిని వెంటనే జగన్మోహన్ రెడ్డి వాటిని చెల్లించి విద్యార్థులకు అమ్మ ఒడి వసతి దీవెన విద్యా దీవన వంటి పథకాలు ఇస్తూ ఫీజు రీయింబర్స్మెంట్, నాడు నేడు ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యార్థులకు మేలు చేశారని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఆ కాయలు 4600 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ నలకుర్తి పృథ్వీరాజ్ నియోజకవర్గం బూత్ కన్వీనర్ మద్ది వెంకటనారాయణ యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు వైయస్సార్ సిపి నాయకులు ఇంకొల్లు శేషగిరి గుంటూరు సురేష్ యాసం శివ గరికిపాటి కృష్ణారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



## 11వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ, మేజర్ న్యూస్:** పట్టణంలోని 11వ వార్డులోని నక్కల కాలువ ప్రాంతాంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవరం పర్యటించారు. వార్డులో డ్రైనేజి సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు నిర్లక్ష్యంగా వదిలేసిన నక్కల కాలువ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు టిడిపి నాయకులు సయ్యద్ జబీన్, పట్టపు చిన్న, కరిముల్ల, సయ్యద్ గఫర్, వీరంకి వేణు, మోబిన్, శ్రీనివాస్, ప్రకాషరావు, మేకల ప్రసాద్, నరసింహారావు, మస్యల వెంకటేరావు, సుకూర్, పసుపులేటి రవి, సునీల్, క్రిష్ణ, శంకరరావు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్.ఎల్.సి)



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక మచిలీపట్నం నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్.ఎల్.సి) ఈ-కిడ్స్ కాన్ఫరెన్స్ ఘనముగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను వారి యొక్క తల్లి తండ్రులు స్వయముగా వచ్చి పరీక్షించి తెలుసుకోవటం జరిగినది. తల్లి తండ్రులు తమ పిల్లల లిటరసీ, న్యూమరసీ, జి ఎ,తెలుగు,రైమ్స్, స్టోరీస్‌లో ప్రదర్శించిన ప్రతిభను చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పిల్లల ప్రతిభను ప్రశ్నల ద్వారా గుర్తించే ప్రయత్నం చేసారు. ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థ ఆర్ అండ్ డి హెడ్ మరియా పాట్రిక్ విశిష్ట అతిగా హాజరు కాగా,జోనల్ కో ఆర్డినేటర్ బి సరళ,ప్రిన్సిపాల్ సి. హెచ్. సత్యవేణి, వైస్ ప్రిన్సిపాల్ డి.చందన, ఏ.ఓ.రవి కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో "యువత పోరు" పోస్టర్లు ఆవిష్కరణ

### విద్యార్థులను నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం నడ్డి విరిచింది

### వైసీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట మార్చి 10 మేజర్ న్యూస్ : పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు యువత పోరు వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుందని అన్నారు. ఈనెల 12న యువత పోరు బాటగా విద్యార్థులతో కలిసి విజయవాడ కలెక్టరేట్ చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్ర అందజేస్తాం అని తెలిపారు. కనుక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు.ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆయన అన్నారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. ఆయన తనయుడు వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు.ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి.యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, కార్మిక విభాగ అధ్యక్షులు – గంగోలు వినోద్, ప్రచారం విభాగ అధ్యక్షులు – గోగుల వెంకయ్య, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, బిఎస్ఎన్ఎల్ రామారావు, న్యాయవాది శివరాత్రి పృధ్వి, మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, గౌరవరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఏ. కిషోర్, అంగన్వాడి సంఘ మహిళా అధ్యక్షురాలు దారావత్తు శ్యామల, నియోజకవర్గ దివ్యాంగుల విభాగ అధ్యక్షులు బాబురావు, దార్ల ప్రసన్నకుమార్, జివాజీ నరసింహారావు, బండి రాజు, యమ్.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగివున్న కళలను బహిర్గతం చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థులలో దాగివున్న కళలను బహిర్గతం చేస్తేనే వారిలోని సృజనకు పదును పెట్టినట్లు అవుతుందని, తద్వారా నూతన

## ఘనంగా నేషనల్ సైన్స్ డే దినోత్సవం

ఆవిష్కరణలు చేయవచ్చని ప్రముఖ కెమిస్ట్రీ లెక్చరర్ దినేష్ అన్నారు. సోమవారం సన్ స్టార్ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎక్స్పో నిర్వహించారు. దినేష్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. వారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహిస్తేనే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని పేర్కొన్నారు. ఏ అంశాన్ని అయినా కృత్యాధార బోధన ద్వారా బోధించడం వలన పిల్లలలో నేర్చుకున్న అంశం పట్ల ఆసక్తి పెరుగుతుందని, అది వారి మనసును హత్తుకుంటుందని, ఆట పాట మాట ద్వారా కృత్యాదార బోధన, అభ్యసనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు చేసిన మోడల్స్ చూసి సైన్స్ పట్ల మక్కువ కలిగే విధంగా ప్రోత్సహిస్తున్న సన్ స్టార్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మెంటర్ శ్రీరామ్, డైరెక్టర్ బి అయ్యప్ప స్వామి, దినేష్, స్టార్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆదిత్య, సన్ స్టార్ స్కూల్ ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం చిత్రకారులను ప్రోత్సహించాలి







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ పదవ వార్షికోత్సవం, చిత్రకళ తపస్వి దామెర్ల రామారావు 128వ జయంతి, మహిళ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక సన్ స్టార్ స్కూల్లో ఆర్ట్ వర్క్ షాప్ ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ఆర్ట్ వర్క్ షాప్ కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రసిద్ధులైన ఆర్టిస్టులు పాల్గొన్నారు. మచిలీపట్నం కాస్మోపాలిటన్ క్లబ్ సెక్రటరీ ఇమ్మడి సాయిరాం జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రముఖ చిత్రకారులు కిర్లంపూడి కి చెందిన కే నాగేశ్వర రావు ఈ వర్క్ షాప్ ఆర్గనైజర్ మాట్లాడుతూ గోదావరి జిల్లాకు చెందిన దామెర్ల రామారావు 128వ జయంతిని అత్యంత ఘనంగా జరుపుకోవాలని చిత్రకారులందరికీ ఎంతో గర్వకారణమన్నారు. దేశ విదేశాల్లో దామెర్ల రామారావు చిత్రాలు ఎంతో ప్రాచుర్యం చెంది భారత దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేశాయని అన్నారు. చిత్రకళ పై ఆదరణ తగ్గుతున్న ఈ రోజుల్లో చిత్ర కళాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. పలువురు ప్రసిద్ధులైన చిత్రకారులతో వివిధ మాధ్యమాల్లో చిత్రకళ దృశ్యాలను విద్యార్థిని విద్యార్థులకు చిత్రకళపై ఆసక్తి కలిగించి చిత్రకారులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రసిద్ధులైన చిత్రకారులు చిత్రకళలో ఉన్న మెళుకవలను, చిత్రాలను ఏ విధంగా తీర్చిదిద్దాలని మొదలగు అంశాలపై సోదాహరణగా వివరించి గీసి చూపించారు. పలువురు పెద్దలు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థుల కు చిత్రాలపై అవగాహన కల్పించారు. ఏలూరుకు చెందిన చిత్రకారులు ఎస్ దేవ్, విజయవాడకు చెందిన కె.వి శివకుమార్, దామెర్ల రామారావు,ప్రముఖ చిత్రకారులు కే నాగేశ్వరరావు చిత్రాలను చిత్రీకరించి ఆహుతులను అల్లరించారు.

కాగా ఈ కార్యక్రమంలో ప్రసిద్ధులైన చిత్రకారులు ఎం సుబ్రహ్మణ్యేశ్వర రావు, పి చిదంబరేశ్వర రావు,ఎల్ ఎన్ ఎస్ ఎస్ తిరునాగరి, వి అంబికా దేవి, జి దుర్గారావు, బి సూర్యనారాయణ, ఎస్ దేవ్, కె.వ శివకుమార్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్రకారులతో పాటు డాక్టర్ ఎం కె వి లక్ష్మీ కుమారి విజయవాడ దూరదర్శన్లో గ్రేడ్ వన్ కెమెరా మాన్ నందం శ్రీనివాసును నిర్వాహకులు పూలమాలలు,దుస్సాలువులతోమెమొంటాలతో ఘనంగా సత్కరించారు. పలువురు విలేకరులు శ్రీనివాసును పూలమాలలు, దుస్సాలువులతో అభినందించారు.మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు పి లలితా మోహన్ వ్యవస్థాపకులు, కార్యదర్శి బి ఎస్ రమేష్లు చక్కటి ఏర్పాట్లు చేసి అభినందనలు అందుకున్నారు.

# 12న వైసీపీ ఫీజు పోరు నిరసనకు తరలిరండి

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మార్చి 12 న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ఫీజు పోరు నిరసన కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, పార్టీ నాయకులను అందరినీ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ సోమవారం సాయంత్రం గుడ్లవల్లేరు మండలం మామిడికోళ్ల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, మాజీ కెడిసిసిబి డైరెక్టర్ పడమట సుజాతల సారథ్యంలో ధరావత్ వెంకటేశ్వర నాయక్, మట్ట కమల, పోస్టల్ రాజు, కుంపటి మాధవి, రాయవరపు మరియమ్మ, కాటూరి ధనలక్ష్మి, సోమపొంగు పెద్ద శాంతి, సోమపొంగు మేరమ్మ, రాయవరపు లీలా, కాటూరి ఏసుమణి, కొడాలి ఎస్తేరు, జీవపూడి జ్యోతి కుమారి, కుంపటి కుమారి, బొక్కినాల రాజమణి, కొడాలి సరోజినీ, మండేల సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ గ్రీష్మ పై తప్పుడు ఆరోపణలను ఖండించిన 'దేశం' నాయకులు



**తోట్లవల్లూరు మార్చి 10 మేజర్ న్యూస్ :** కూటమి తరపున శాసనమండలి అభ్యర్థిగా ప్రకటించిన దళిత మహిళ కావలి గ్రీష్మ పై సాక్షి దినపత్రికలో తప్పుడు ఆరోప ణలు ప్రచురించడాన్ని తోట్లవల్లూరు మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం సాయంత్రం వల్లూరుపాలెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రీష్మ తాత అయిన జస్టిస్ పున్నయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంస్కరణలకు ఆద్యుడని పేర్కొన్నారు. అలాగే గ్రీష్మ తల్లి ప్రతిభా భారతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ హయాంలో మంత్రిగా, చంద్రబాబు నాయుడు హయాంలో మహిళా స్పీకర్ గా ఎంతో సేవలు అందించారన్నారు. అలాంటి కుటుంబం నుంచి వచ్చిన ఉన్నత విద్యావంతురాలు, యువ నాయకురాలు, దళిత ముద్దుబిడ్డ కావలి గ్రీష్మ పై సాక్షిలో ఆ విధంగా రాయడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఆరోజు మ హానాడులో గ్రీష్మ మాట్లాడిన మాటలను వక్రీకరించి తప్పుగా సాక్షి పేపర్ లో అలా రాయడం విచారకరమన్నారు. ఆరోజు వైసిపి పాలకులు రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులపై దాడులు, ఎదురు తిరిగిన వారిపై హత్యలు, హత్యాయత్నాలు, మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు చేస్తూ ఎస్సీల పథకాలను పక్కదారి పట్టించడం, ఎస్సీల సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేయడం, దళిత నాయకులను, ఉద్యోగస్తులను అవమానపరచడం, వారిపై దాడులు చేయించడం నిత్యం రాష్ట్రంలో జరుగుతున్న సందర్భంలో మహానాడులో ఆమె ఖండించడం జరిగిందన్నారు. నా ఎస్సీలు, నా బీసీలు అని నిత్యము వల్లించే వైఎస్ఆర్సిపి నాయకులకు ఈరోజు ఒక దళిత మహిళకు ఎమ్మెల్సీ సీటు ఇవ్వడం బాధగా ఉన్నట్లుందన్నారు. మీ ప్రభుత్వంలో లాగా బూతులు తిట్టిన వాళ్లకి, కన్న తల్లి లాంటి తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పై దాడులు చేసిన వారికి, చంద్రబాబు నాయుడు ఇంటి పై దాడి చేసిన వారికి మీరు పదవి ఇచ్చినప్పుడు గుర్తు రాలేదా సాక్షి మీడియా భారతికి అంటూ ప్రశ్నించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ బ్యాంక్ అధ్యక్షులు ఆచంట కోటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ నిర్వహణ కార్యదర్శి యేమినేని వెంకటేశ్వరరావు, వల్లూరుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడే వాసు, ప్రధాన కార్యదర్శి ధూపాటి వాసు, పార్టీ సీనియర్ నాయకులు చిట్టి బొమ్మ వెంకట శివరావు పాల్గొన్నారు.



## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే

**జగ్గయ్యపేట మార్చి 10 మేజర్ న్యూస్ :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మహిళల విద్యాభివృద్ధికి పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని విజయవాడ రోడ్డులో గల సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద 128వ వర్ధంతిని పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మ వారి దేవస్థానం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, కార్మిక విభాగ అధ్యక్షులు - గంగోలు వినోద్, ప్రచారం విభాగ అధ్యక్షులు - గోగుల వెంకయ్య, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, బిఎస్ఎన్ఎల్ రామారావు, న్యాయవాది శివరాత్రి పృద్వి, మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, గౌరవరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఏ. కిషోర్, అంగన్వాడి సంఘ మహిళా అధ్యక్షురాలు దారావత్తు శ్యామల, నియోజకవర్గ దివ్యాంగుల విభాగ అధ్యక్షులు బాబురావు, దార్ల ప్రసన్నకుమార్, జివాజీ నరసింహారావు, బండి రాజు, యమ్.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హస్టల్ని వినియోగంలోకి తేవాలి



**గుడివాడ, మేజర్ న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని బిసి సంక్షేమ హాస్టల్ని నిరుపయోగం ఉంచడం తో ప్రస్తుతం అది శిథిలవస్థలోకి వచ్చిందని ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి హాస్టలను వినియోగంలోకి తీసుకురావలని సిపియం పట్టణ కార్యదర్శి ఆర్సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ కాలనీలో నిరుపయెగం ఉన్న బిసి హస్టలను సియం నాయకులు లంకా సురేంద్ర, రేపాని కొండ, మహిళా నాయకురాలు రజనీలతో కలసి ఆర్సిపి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీకి మొదట ఉన్న హస్టల్ నిరుపయోగం ఉండడం వల్ల అసాంఘిక కార్యక్రమాలు అడ్డాగ మారిందన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి హస్టల్ను ఉపయోగంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘీభావం



**గుడివాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండలం నల్లభల్లి పంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా పని చేయాలని కార్యదర్శిపై ఒత్తిడి చేసి, భౌతికంగా దాడి చేయడాన్ని ఏపీ పంచాయతీ కార్యదర్శుల సంఘం గుడివాడ యూనిట్ సోమవారం ఖండించింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి విష్ణుప్రసాద్, విస్తరణ అధికారి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని అధికారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



**పమిడిముక్కల మార్చి 10 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారిని పెండ్లి కుమారుని చేశారు. సాయంత్రం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం పరిషత్ దక్షిణ, రుత్విక్వగరణ, రక్షాబంధన్, అంకురారోపణ అగ్ని ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు అగస్త్యరాజు రామ్మోహన్రావు, కార్యనిర్వహణ అధికారి ఆర్.మాధవీలత ల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పేదల ఆరోగ్యానికి కొండంత అండ సీఎంఆర్ఎఫ్







## అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### నియోజకవర్గంలోని 30 మందికి రూ.51.60 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** అశోక్‌నగరలోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 30 మందికి మంజూరైన రూ.51.60 లక్షల చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి అమ్మిశెట్టి వాసు,టీడీపీ నాయకులు బొప్పన భవకుమార్ పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది గొప్ప కార్యక్రమమని అన్నారు. అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రిలో వైద్యానికి సొంత నిధులను ఖర్చు చేసి సేవలు పొందిన వారికి ఆ నగదు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందచేస్తున్నారని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ఐదు సంవత్సరాల పాలనలో పది మందికి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం చేయలేదన్నారు. 9 నెలల కూటమి పాలనలో తూర్పు నియోజకవర్గంలో కోటి రూపాయలకుపైగానే సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులను అందచేశామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందాలన్నారు. పేదలైన వారు ఈ సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సేవలకు చేసిన ఖర్చులను ప్రభుత్వం నుంచి పొంది వారు ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా కూడా ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేసి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. నియోజకవర్గంలోని వారు స్థానికంగా ఉన్న నాయకులను గాని ఎమ్మెల్యే కార్యాలయంలో కాని సంప్రదిస్తే సీఎంఆర్ఎఫ్ గురించిన పూర్తి వివరాలు తెలియజేస్తారని చెప్పారు. ఇప్పుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులను తీసుకున్న వారు ఈ నగదును వారి సొంత ఖర్చులను ఉపయోగించుకోవాలే కాని మరోకరికి అప్పుగా ఇవ్వడం చేయవద్దని చెప్పారు. ప్రతి వారం మన నియోజకవర్గ కార్యాలయం నుంచి అందచే స్తున్న సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను పరిశీలించి కూటమి ప్రభుత్వం చెక్కులను మంజూరు చేస్తుందన్నారు. పేదలకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరోగ్యశ్రీ పథకానికి అర్హత లేని వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెక్కులను అందచేయడం అభినందించదగిన విషయమని అన్నారు. నియోజకవర్గంలోని 15వ డివిజన్‌కు చెందిన కార్యకర్తకు గుండెకు సంబందించిన వైద్య చికిత్సలు చేయాల్సి వచ్చిందని, ఆరోగ్యశ్రీ మంజూరు కాదని వైద్యులు చెప్పడం వెంటనే ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులను చెల్లించి ఆ కార్యకర్తకు శస్త్ర చికిత్స చేయించారన్నారు. టీడీపీ నాయకుడు బొప్పన భవకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నిత్యం అందుబాటులో ఉండటమే కాకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా సుమారు ప్రతి నెలా రూ.కోటికి పైగా విలువైన చెక్కులను పంపిణీ చేస్తున్నారన్నారు. పేదలకు స్వయంగా చెక్కులను అందచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో చాలా మంది ఉంటారని కాని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాదిరిగా ఏవిధమైన వివాదాలకు తావు లేకుండా తన సొంత నిధులతో పేదలకు సహయం చేస్తున్న ఏకైక ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అని అన్నారు. కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నియోజకవర్గ ప్రజలకు ఏ సహాయం కావాలన్నా తాను ముందు ఉండటమే కాకుండా, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సీఎంఆర్ఎఫ్ ద్వారా కూడా సహయం అందేలా చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, కార్పోరేటర్లు పొట్లూరి సాయిబాబు, దేవినేని అపర్ణ, నాయకులు రత్నం రమేష్, నందిపాటి దేవానంద్, దాసరి గాబ్రియేల్, పడాల గంగాధర్, కోనేరు రాజేష్, నర్రా కిషోర్, యలమంచిలి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సరఫరా పనులను పరిశీలించిన చైర్మన్ కృష్ణకుమారి

**నందిగామ, మార్చి 10, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో మంచినీటికి ఎటు వంటి సమస్య లేకుండా ఎల్లప్పుడు పర్యవే క్షిస్తూ ఉండాలి అని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు. సోమవారం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ నగర పరిధిలో నుంచి నీటికి ఎటువంటి సమస్యలు లేకుండా సకా లంలో తాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మండవ కృష్ణకుమారి అధికారులను ఆదేశించారు. వాటర్ ట్యాంకులను, సిబ్బంది పని తీరును, వాటర్ ట్యాంకులు ఏఏ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

## అన్ని బరియల్ గ్రౌండ్స్‌లో వసతులుండాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో ఉన్న అన్ని బరియల్ గ్రౌండ్సలో మరుగుదొడ్లు, నీటి సరఫరా వసతులు ఉండాలి అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం ఉదయం ముత్యాలంపాడు వద్దగల స్వర్గపురి, అంబేద్కర్ పార్క్ పరిశీలించారు. కావాల్సిన అన్ని వసతులను కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో ఉన్న బరియల్ గ్రౌండ్స అన్నిటిలోనూ మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలని అందుకు అధికారులు పర్యవేక్షించి నివేదికనందించాలని అధికారులను ఆదేశించారు. ముత్యాలంపాడు లోని అంబేద్కర్ పార్క్‌ను పరిశీలించి, పార్కును అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పని చేయాలని నగరంలో ఉన్న అన్ని పార్కులను పర్యవేక్షించి, కావాల్సిన వసతులన్నీ అమర్చి, ప్రజలకు పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణవరణానికి ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పీ వెంకటనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, బయాలజీ సూర్యకుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ శాఖల ద్వారా జీవనోపాదుల పురోభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ జీవనోపాదుల పురోభివృద్ధి కోసం సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన గురువారం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)సీఈవో జిల్లాకు రానున్నారని వారు జిల్లాలో సామర్థ్యం ఉన్న వివిధ రకాల జీవనోపాదుల పురోభివృద్ధికి చర్యలు తీసుకునేందుకు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించనున్నారన్నారు. కొత్తగా వస్తున్న పారిశ్రామికవేత్తలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర విషయాలపై కూడా వివరాలు అందజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, వ్యవసాయ శాఖ డిడి మనోహర్, ఎల్డిఎమ్ లోకేష్, చేనేత జౌళి శాఖ ఏడి సాయి ప్రసాదు జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మైత్రి ది కంప్లీట్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏసీ ప్రారంభోత్సవం







## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య

### సరికొత్త రుచులతో క్వాలిటీ ఫుడ్ అందిస్తున్న రెస్టారెంట్

**నందిగామ, మార్చి 10, మేజర్ న్యూస్:** పట్టణంలో విజయవాడ రోడ్డు కే ఎం ఆర్ హాస్పిటల్ పక్కన మైత్రి ది కంప్లీట్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏసీ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ అన్ని రకాల బిర్యానీ, అన్ని రకముల వెజ్ అండ్ నాన్ వెజ్, తందూరి, చైనీస్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు.అన్ని రకముల ఫంక్షన్లకు వెజ్ అండ్ నాన్ వెజ్ ఆర్డర్లపై కేటరింగ్ చేయబడును. చికెన్, మటన్, దమ్ బిర్యానీ బాస్మతి రైస్‌తో చేయుట మా ప్రత్యేకత. ఉచిత హోమ్ డెలివరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి సీనియర్ నాయకులు కోగంటి బాబు, వీరంకి వీరస్వామి, ఏచూరి రాము తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకటట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999